# మోకీలు, తుంటి నొప్పుల నుండి విముక్తి

వయసు పైబడే కొద్ది వచ్చే కీళ్ళ అరుగుదల వలన లేదా చిన్న వయస్సులోనే కీళ్ళవాతం, ప్రమాదాలు, హిస్టిరెక్టమి, కాల్షియం లోపాల వలన... కారణాలు ఏవైనా కీళ్ళ అరుగుదల వలన నడక నరకప్రాయమై, చిన్న చిన్న పనులకు కూడా ఇతరులపై ఆధారపడుతుంటారు. ఇటువంటివారికి కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్స పునర్జన్మ అని చెప్పవచ్చు.

**మోకీలు మార్పిడి శస్త్రచికిత్స ఎవరికి అవసరం?**

1. కొన్ని నెలలుగా లేదా సంవత్సరాలుగా మోకీలు నొప్పి తగ్గక బాధపడుతుండటం.
2. 10 నిముషాలుకంటే ఎక్కువ సమయం నిలబడలేకపోవడం.
3. 500 గజాల కంటే ఎక్కువ నడవలేకపోవడం.
4. కొన్ని మెట్లు కూడా ఎక్కలేకపోవడం.
5. మోకాలు నొప్పులు ఎటువంటి మందులకు తగ్గకపోవడం.
6. ఎక్స్‌రేలో మోకీలు అరుగుదల చాలా ఎక్కువగా ఉండటం.

పైన చెప్పిన ఆరు సమస్యలు అన్నీ ఉన్నవారికి మాత్రమే మోకీలు మార్పిడి శస్త్రచికిత్స అవసరం పడవచ్చు. ఈ మోకీలు మార్పిడి శస్త్రచికిత్సా విధానంలో ఎన్నో అధునాతన పద్ధతులు వెలుగులోనికి వచ్చాయి.

**కీలు మార్పిడిలో ఏం చేస్తారు?**

కీలు మార్పిడిలో, అరిగిపోయిన మృదులాస్థిని తొలగించి తొడవైపు ఎముక భాగానికి మరియు క్రిందివైపు ఎముక భాగానికి మెటల్ ఇంప్లాంట్ మధ్యలో ప్లాస్టిక్ ను అమర్చెదరు.

**ఫాస్ట్‌ట్రాక్ అనస్థీషియా:**

ఇదివరకు ఇచ్చే అనస్థీషియా పద్ధతిలో ఆపరేషన్ తరువాత నొప్పులు ఎక్కువగా ఉండటం వలన పేషెంట్స్ రెండు రోజులు తరువాత గాని నడక మొదలు పెట్టేవాళ్ళు కాదు. కాని ఈ నూతన పద్ధతిలో అనస్థీషియా ఇచ్చి సర్జరి చేసిన వారిలో నొప్పి చాలా తక్కువగాఉండటం, చాలామంది సర్జరి చేసిన రోజు సాయంత్రం నుండే నడక ఆరంభించడం మరియు రెండు రోజులలోనే డిస్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్ళటం జరుగుతుంది. ఇలా మొదటి రోజు నుండే నడవడం వలన వారి ఆత్మవిశ్వాసం పెరిగి చాలా తొందరగా కోలుకోవడం గమనించదగ్గ విషయం.




డా॥ కీర్తి పాలడుగు
ప్రముఖ మోకీలు, తుంటి శస్త్రచికిత్స & ఆర్థరోస్కోపి నిపుణులు, శ్రీకర హాస్పిటల్స్
Ph: +91 91000 49797, 040 4747 0000
EHS సదుపాయం కలదు


**కీలు మార్పిడి తరువాత జీవన విధానం:**

కొంతమందిలో కీలు మార్పిడి తరువాత అస్సలు నడవకుండా ఉండే పరిస్థితి ఉంటుంది అనే అపోహ ఉంటుంది. కాని ఇప్పుడున్న అత్యాధునిక సాంకేతిక విధానాలతో శస్త్రచికిత్స చేయడం వలన ఇన్ఫెక్షన్లు, ఇబ్బందులు వచ్చే అవకాశం చాలా అరుదు. కీలు మార్పిడి కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లు కలిగిన ఆధునికమైన ఆసుపత్రులలో కీలుమార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు దరిచేరవు. దీని వల్ల శస్త్రచికిత్స నుండి మీరు తొందరగా కోలుకొని, మీ మునుపటి జీవన విధానం సంతోషంగా గడపటం జరుగుతుంది. ముందులాగే, నడవడం, పరిగెత్తడం, జాగింగ్ వంటివి ఎంతో ఉత్సాహంగా చేసుకోవచ్చు. అంతే కాకుండా మీ మోకాలును మడుచుకొని సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. అంతేకాక కొద్దికాలంలోనే నిత్యావసర పనులు చేసుకోవడమేకాక, మెట్లు ఎక్కడం, వాహనాలు నడపటం కూడా జరుగుతుంది.





మానవ శరీరంలో తుంటి కీలు అనేది అతిపెద్ద మరియు అత్యంత స్థిరమైనది. ఇది అతిపెద్ద బాల్ మరియు కప్ లాంటి ఆకారం కలిగిన ఎముకల సముదాయం. బాల్ అనేది తుంటి ఎముకకు పైచివరన ఉంటుంది. మనం రోజూ ఏ పని చేస్తున్నా మిగతా అన్ని శరీర భాగాలతో ఒక సమన్వయ స్థితిలో ఉండేలా ఈ తుంటి కీలు ఒక స్థిరత్వాన్ని అందిస్తుంది.

**సాధారణంగా తుంటి నొప్పి క్రింది కారణాల వలన వస్తుంది**

**ఆస్టియో ఆర్థటిస్:** వయసు పైబడిన వారిలో ఎముకల రాపిడి వల్ల వచ్చే నొప్పి.

**రెమటాయిడ్ ఆర్థటిస్:** మృదులాస్థిని నాశనం చేసే రోగనిరోధక రుగ్మత. దీనిని కీళ్ళవాతం అని కూడా అంటారు. **ఏ. వి. ఎన్.:** తుంటి యొక్క ముఖ్య భాగంలో రక్త ప్రసరణ లేకపోవడం వల్ల వచ్చే రుగ్మత.

**శస్త్రచికిత్స ఎప్పుడు సిఫారసు చేయబడుతుంది?**

1. తుంటి నొప్పి ప్రతీరోజూ తీవ్రంగా వేధిస్తున్నపుడు.

2. నడుస్తున్నపుడు, వంగినపుడు, మెట్లు ఎక్కినపుడు నొప్పి తీవ్రంగా ఉన్నపుడు. 3. విశ్రాంత సమయంలో కూడా నొప్పి వేధిస్తున్నపుడు. 4. తుంటి భాగం ధృడంగా లేనపుడు. 5. మందులు, ఫిజియోథెరపి, నడక వంటి చికిత్సల వల్ల కూడా నొప్పి తగ్గనపుడు. 6. తుంటి కీలు విరిగినపుడు

తుంటి మార్పిడిలో ఉపయోగించే కృత్రిమ కీలు అమరిక వల్ల పేషెంట్లు నొప్పి నుండి ఉపశమనం పొంది తమ రోజువారీ కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుంది. దీని వలన మెట్లు ఎక్కడం, వాహనం నడపగలగడం వంటి సాధారణ పనులు అన్నీ సులభతరమవుతాయి.

**తుంటి మార్పిడి శస్త్రచికిత్స అంటే ఏమిటి?**

విరిగిపోయిన / అరిగిపోయిన తుంటికి ఒక వైపు మెటల్ లేదా సిరామిక్ బాల్ కలిగిన ఇంప్లాంట్‌ను, మరొక వైపు సిరామిక్ లేదా పాలీ కలిగిన కప్పును అమర్చడమే తుంటి మార్పిడి శస్త్రచికిత్స.

**శస్త్రచికిత్స నిబంధనలు:**

శస్త్రచికిత్స చేయడానికి ముందు పేషెంటుకు కొన్ని నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి. సర్జికల్ ప్రొఫైల్, గుండె మరియు ఇతర వైద్య పరీక్షలు, అనస్థీషియా పరీక్షల ద్వారా పేషెంట్ ఆరోగ్యం శస్త్రచికిత్సకు సన్నద్ధంగా ఉందో లేదో తెలుసుకోబడుతుంది. ఇంప్లాంట్ అనేది పేషెంటు యొక్క అవసరం ప్రకారం నాణ్యత, మరియు ఎముక యొక్క సామర్థ్యం ఆధారంగా చేసుకుని ఎన్నుకోబడుతుంది.

శస్త్రచికిత్సానంతరం ఒక క్రమమైన పద్ధతిలో వివిధ దశలుగా నడక మరియు కూర్చోవడం, నిలబడడం, 3-4 వారాలలో మెట్లు ఎక్కడం, తమ పనులు చేసుకోగలగడం, 4-6 వారాలలో వాహనాలు నడపగలగడం జరుగుతాయి.




**అధిక బరువు కలవారు శస్త్రచికిత్స చేయించుకోవచ్చా?**

తుంటి మార్పిడికి పేషెంటు యొక్క వయసు, బరువులతో ఏమాత్రం సంబంధం లేదు. పేషెంటు యొక్క నొప్పిని, తుంటి స్థితిని పరిగణలోకి తీసుకుని శస్త్రచికిత్స అనేది సూచించడం జరుగుతుంది.

**శస్త్రచికిత్స తరువాత ఉత్పన్నమయ్యే సమస్యలు:**

ప్రపంచవ్యాప్తంగా తుంటి మార్పిడి శస్త్రచికిత్స తరువాత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం 2 శాతం కంటే తక్కువ ఉంటుంది. వీటిలో ఇన్ఫెక్షన్లు, రక్తం గడ్డ కట్టడం, రెండు కాళ్ళ మధ్య అసమానతలు, స్థానభ్రంశం లాంటివి ఉంటాయి. కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన, ఇంప్లాంట్ లో డ్యూయల్ మొబిలిటి మూలంగా ఇంప్లాంట్ స్థానభ్రంశం చెందే అవకాశం చాలా అరుదు.